## విలేకరులు కావలెను

**రన్ న్యూస్ తెలుగు దినపత్రిక**
ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న రన్ న్యూస్ తెలుగు దిన పత్రికకు పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

**సెల్ : 94932 79768**
ఎడిటర్ దాసరి మధుసూదన్

RNI No. TGTEL/25/A4367

# రన్ న్యూస్

ప్రతి అక్షరం ప్రజల కోసం

జాతీయ తెలుగు దిన పత్రిక




PUBLISHED FROM : WARANGAL | సంపుటి : 1 | సంచిక : 188 | బుధవారం 8 ఏప్రిల్ 2026 | ఎడిటర్ : దాసరి మధుసూధన్ | పేజీలు :4 | వెల : 4/-

# కాస్లాబాద్ లో కుస్తీ ఉత్సవాలు

**మహారాష్ట్ర, కర్ణాటక నుంచి మల్లయోధుల భారీ హాజరు**
**విజేతలకు నగదు ₹11.000/-**
**రూపాయలు బహుమతులు అందజేత**

**రన్ న్యూస్,పెద్ద కొడప్‌గల్:** మండలంలో ని కాస్లాబాదు గ్రామంలో సోమవారం నిర్వహించిన కుస్తీ పోటీలు ఎంతో వైభవంగా, ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ పోటీలకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాత్రమే కాకుండా జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని పరిసర ప్రాంతాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా మల్లయోధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పోటీలకు హాజరయ్యారు. సాంప్రదాయానికి అనుగుణంగా కొబ్బరికాయ కుస్తీతో పోటీలను ప్రారంభించగా, ప్రారంభం నుంచే ప్రేక్షకుల్లో ఉత్సాహం నెలకొంది. యువ మల్లయోధులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ పోటీల్లో పోటాపోటీగా తలపడ్డారు. ప్రతి పోటీ కూడా ఉత్కంఠభరితంగా సాగి, ప్రేక్షకులను కట్టిపడేసింది. ఈ కుస్తీ పోటీలను వీక్షించేందుకు కాస్లాబాదు గ్రామంతో పాటు పరిసర గ్రామాల నుంచి కూడా ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. పోటీల సందర్భంగా మల్లయోధులకు గ్రామ పెద్దలు, నిర్వాహకులు ప్రత్యేకంగా ప్రోత్సాహం అందించారు. విజేతలకు బహుమతులు అందజేసి సన్మానించారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం ఈ తరహా పోటీలను నిర్వహించాలని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కుస్తీ వంటి సంప్రదాయ క్రీడలు యువతలో ధైర్యం, శారీరక దృఢత్వం పెంచుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీలను విజయవంతం చేశారు. మొత్తంగా పహిల్వాన్‌ల స్థాయిని బట్టి రూ.10 నుంచి రూ.5000 వరకు నగదు బహుమతులు ఏర్పాటు చేశారు. చివరి ప్రధాన పోటీలో విజేతలకు 11,000



తులాల వెండి కడియాన్ని బహుమతిగా అందజేసి సత్కరించారు. కాస్లాబాదు గ్రామంలో నిర్వహించిన ఈ కుస్తీ పోటీలు క్రీడా స్ఫూర్తిని చాటుతూ ఘనవిజయంగా ముగిశాయి.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చైతన్య యాదవ్, పత్తి సంతోష్ సెట్, మాజీ సర్పంచ్ బుశప్ప, సతీష్ యాదవ్, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# హన్మకొండ కలెక్టరేట్. మొక్కజొన్నలకు మద్దతు ధర 2400రూపాయలుఇవ్వాలి.

**గ్రామస్థాయిలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి.ఏ ఐ కె ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ రెడ్డీ హంస రెడ్డి. .**

**హనుమకొండ రన్ న్యూస్** ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్. (ఏ ఐ కె ఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో ఏవో గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ రెడ్డి హంసా రెడ్డి మాట్లాడుతూ... దేశానికి అన్నం పెట్టే రైతులు, ఉత్పత్తి ఖర్చులు పెరిగి ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు సరైన మద్దతు ధర రాక రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతూ వ్యవసాయాన్ని వదిలి కూలీలుగా, సంఘటిత కార్మికులుగా మారుతున్న పరిస్థితులు కనబడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పత్తి పంట దెబ్బతిని తీవ్రంగా నష్టపోయి ఉన్న రైతంగం అనేక ఇబ్బందులు పడి ప్రత్యామ్నయంగా పండించినమొక్కజొన్న పంటను రైతులు అమ్ముకోవడానికి ప్రయత్నిస్తే సరైన మార్కెట్ సౌకర్యం లేక వ్యాపారులు, మధ్య దళారులు మద్దతు ధర క్వింటా 2400 రూపాయలకు కొనాల్సింది పోయి కేవలం 1800 రూపాయల లోపు మాత్రమే కొనుగోలు చేస్తూ రైతులను ముంచుతున్నారు. రాష్ట్రప్రభుత్వం మక్కల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని ఆర్భాటంగా ప్రకటించిన క్షేత్రస్థాయిలో అమలు చేయడం లేదు ఇదే వ్యాపారులకు, దళారులకు వరశీగా మారింది. ఇప్పటికైనా తక్షణమే రైతులు మొక్కజొన్నలు పండించిన ప్రతి గ్రామంలో మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల మొక్కజొన్నలు కొనుగోలు చేసి మద్దతు ధర అమలు చేసి రైతులను ఆదుకోవాలని అల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా నుండి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతులను మభ్యపెట్టి మద్దతు ధర కన్నా తక్కువకు కొనుగోలు చేసి రైతులను నష్టపరిచే వ్యాపారులపై, దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కొనుగోలు కేంద్రాలలో కుంటి సాకులతో రైతుల మొక్కలను కొనుగోలు చేయకుండా



రైతులను నష్టపరిచే యంత్రాంగంపై చర్యలు చేపట్టి రైతులు మొక్కజొన్నలను భేషరతుగా మద్దతు ధరకు కొనుగోలు చేసి వారికి న్యాయం చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఓక్కల కిషన్, కర్ర రాజిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మల్లారెడ్డి, చీపురు ఓధయ్య లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అటవీ ప్రాంతంలో సోయలేక పడిపోయిన వ్యక్తికి సహాయం చేసిన సర్పంచ్ యువత





**చర్ల ఏప్రిల్ 7 (రన్ న్యూస్):** చర్ల మండలం ఆర్.కొత్తగూడెం గ్రామ పరిధిలోని చింతకుప్ప మార్గంలో పాండురంగాపురానికి చెందిన పర్షిక శ్రీను అనే వ్యక్తి అపస్మారక స్థితిలో పడిఉండటాన్ని స్థానికులు గమనించారు. తీవ్ర ఎండల కారణంగా వడదెబ్బ తగిలిందా లేక ఇతర కారణాల వల్ల స్పృహ కోల్పోయాడా అన్నది స్పష్టంగా తెలియరాలేదు. ఆ దారిలో వెళ్తున్న చెల్లా ముత్యాలరావు పరిస్థితిని గుర్తించి వెంటనే గ్రామ సర్పంచ్ రవికుమార్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సర్పంచ్ ఆలస్యం చేయకుండా వెంటనే ట్రాక్టర్‌ను పంపించి బాధితుడిని ఆసుపత్రికి తరలించేలా చర్యలు చేపట్టారు. స్థానిక యువకులు హరికృష్ణ, రాజేష్, మధు, పవనాచారి తదితరులు కలిసి శ్రీనును హుటాహుటిన ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందేలా చూశారు. ఆపదలో ఉన్న వ్యక్తిని కాపాడటంలో సమయస్ఫూర్తితో స్పందించిన సర్పంచ్ రవికుమార్, యువకులను గ్రామస్థులు అభినందించారు.

## పోలీసు శాఖ సర్వీసులోని ఎఎస్సైలు / హెడ్ కానిస్టేబుల్స్ కు సబ్ ఇన్ స్పెక్టర్ పదోన్నతికి ఎంపిక పరీక్షలు.

**పోలీసు శిక్షణ కేంద్రంలో పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించిన కర్నూలు ఎపిఎస్పీ రెండవ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్ ఐపియస్ .**

**రన్ న్యూస్ కర్నూలు జిల్లా ప్రతినిధి** కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ ఐపియస్ ఆధ్వర్యంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారి పర్యవేక్షణలో కర్నూలు జిల్లా పోలీసు శిక్షణా కేంద్రంలో నిర్వహిస్తున్న సబ్ ఇన్ స్పెక్టర్ పదోన్నతి ఎంపిక పరీక్షలను కర్నూలు ఎపిఎస్పీ రెండవ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్ ఐపియస్ మంగళవారం పరిశీలించారు.రాయలసీమ జోన్ పరిధిలోని ఎఎస్సైలు / హెడ్ కానిస్టేబుల్స్ మొత్తం 72 మంది ఈ ఎస్సై పదోన్నతి పరీక్షలకు హాజరైనారు. ఇండోర్ పరీక్షలు.పేపర్ 1 - ఎగ్జామ్ లో ఐ.పి.సి(భారతీయ శిక్షాస్మృతి), నేరప్రక్రియ కోడ్ (సి.ఆర్.పిసి) భారతీయు సాక్ష్యాధారాల చట్టం, ప్రత్యేక స్థానిక చట్టాలు,పేపర్ 2 - ఎగ్జామ్ లో - పోలీసు విధానం, విచారణ న్యాయం, వైద్య విషయాలు, నేర వైజ్ఞానిక శాస్త్రం, వేలు ముద్ర, పాద ముద్రలు, శాస్త్రీయ సహాయం, నేరాలను నిరోధించడం , గుర్తించడం వంటి తదితర విభాగాలపై పరీక్షలు నిర్వహించారు.ఏప్రిల్ 8 వ తేది బుధవారం ఔట్ డోర్ పరీక్షలు నిర్వహిస్తారు.డ్రిల్లు, ఆయుధాల పై పరిజ్ఞానం , నేర స్థల పరిశీలన, మౌఖిక పరీక్ష(ఓరల్ టెస్ట్) తదితర



అంశాలపై పరీక్షలు నిర్వహిస్తారు. ఈ పరీక్షల నిర్వహణకు డిటిసి ప్రిన్సిపల్ హుస్సేన్ పీరా , డిటిసి వైస్ ప్రిన్సిపల్ దుర్గాప్రసాద్ పటిష్ట భద్రత ఏర్పాట్లు చేపట్టారు. ఆయా పరీక్షలలో ప్రతిభ కనబరచిన వారికి సబ్ ఇన్ స్పెక్టర్ లుగా పదోన్నతులు కల్పిస్తారు. ఈ పరీక్షల నిర్వహణ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ / డిటిసి ప్రిన్సిపాల్ హుస్సేన్ పీరా,కర్నూలు డిటిసి డిఎస్పీ / వైస్ ప్రిన్సిపాల్ దుర్గప్రసాద్ , డిఎస్పీ లు శ్రీనివాసులు, బాల స్వామి రెడ్డి , సూర్యనారాయణ రెడ్డి, పోలీసు వెల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి గారు, నన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నందిని, కర్నూలు రేంజ్ డిఐజి మేనేజర్ రత్నప్రకాష్, సిఐలు , ఎస్సై లు , డిఐజి ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళ మృతికి కారణమైన కారు డ్రైవర్‌కు జైలు శిక్ష, జరిమానా

**రన్ న్యూస్ ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా । 07-04-2026** మహిళ మృతికి కారణమైన కారు డ్రైవర్‌కు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే సాయి శ్రీ మంగళవారం తీర్పు చెప్పారు. జూలూరుపాడు మండలం పడమటి నర్సాపురానికి చెందిన నాచబోయిన ప్రశాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, 21 ఏప్రిల్ 2016 రాత్రి అతివేగంగా అజాగ్రత్తగా నడిపిన కారు ఇంట్లోకి దూసుకెళ్లి నాచబోయిన లలిత అక్కడికక్కడే మృతి చెందిన ఘటన జరిగింది. అదే సమయంలో 100 గజాల దూరంలో మోటార్ సైకిల్‌ను ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు కలిగినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో 14 మంది సాక్షులను విచారించిన అనంతరం, కారును నడిపిన నందిగామ పవన్ కుమార్‌కు



ఒక సంవత్సరం 6 నెలల జైలు శిక్షతో పాటు రూ.5000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ కేసులో ప్రాసిక్యూషన్‌ను ఏపీపీ బి. విశ్వశాంతి నిర్వహించగా, కోర్టు నోడల్ అధికారి ఎస్సై డి. రాఘవయ్య, కోర్టు పీసీ ఉపేందర్ రావు సహకరించారు.

## కల్యాణమస్తు పథకం.




**రన్ న్యూస్ :వరంగల్. ప్రతినిధి. నల్ల. మహేష్.** పట్టణ ఆర్యవైశ్య సంఘంలో, సేవ దృక్పధంతో,అత్యంత ప్రతిష్టత్మకంగా, నిర్యహిస్తున్న కల్యాణమస్తు పథకం ద్వారా వరంగల్ వైశ్య భవన్ క్యాంప్లెక్స్ లో వరంగల్, కాశిబుగ్గ ప్రాంతంలో నివసిస్తున్న నిరుపేద ఆర్య వైష్యులు అయిన, పద్మ శారద-వెంకటేశ్వర్లు, దంపతుల వారి కుమార్తె పద్మ శృతి ఆమె విహాహా సందర్భంగా, మంగళ సూత్రములు, మట్టెలు, నగదు, రూ "3016 లు పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు, గుండా ప్రకాష్ అందజేసినారు. వారు మాట్లాడుతూ, 'కల్యాణమస్తు' పథకం, ద్వారా నగరంలోని నిరుపేద ఆర్య వైష్యులు వారి కుమార్తెల, విహాహా సందర్భంగా ఎంతమందికయినా, ఈ ప్రయోజనం అందజేస్తమని, తెల్పడం జరిగింది. ఈ కార్యాక్రమంలో, ఈ. సి. సభ్యులు, పాలరావు, కృష్ణ మూర్తి, ఇరుకుల్ల,పాపారావు, వేణిశెట్టి సాదాకుమార్, తదితరులు పాల్గొన్నారు. ఆర్య వైశ్య సంఘంలో నిర్యహించు ఇతర పలురకాల సంక్షేమ పథకాలను ఆర్య వైష్యులందరు సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది.ద

## విశ్రాంత ఉద్యోగులకు హెచ్చరిక

**: లైఫ్ సర్టిఫికెట్లు ఏప్రిల్ 15లోపు తప్పనిసరి**
**సర్టిఫికెట్ సమర్పించని పెన్షనర్లకు పెన్షన్ నిలిపివేత**

**భద్రాచలం, ఏప్రిల్ 06 (రన్ న్యూస్) :**రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు ఇప్పటికీ లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించని వారు ఏప్రిల్ 15వ తేదీలోపు తప్పనిసరిగా అందజేయాలని అధికారులు సూచించారు. లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించని పక్షంలో ఆయా పెన్షనర్ల పెన్షన్లు నిలిపివేయబడతాయని హెచ్చరించారు. పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికెట్లను మీసేవ యాప్ లేదా జీవన్ ప్రమాణం ద్వారా ఆన్లైన్లో భద్రాచలం ఎస్టీవో టీ సుభద్రకి పంపించాలని తెలిపారు. ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎల్.వి. ప్రసాద్, కోశాధికారి డి. కృష్ణమూర్తి ఒక ప్రకటనలో వెల్లడిస్తూ, ఎస్టీఓ పరిధిలో ఇంకా 153 మంది విశ్రాంత



ఉద్యోగులు లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాల్సి ఉందని తెలిపారు. ఈ సంబంధిత లిస్టు భద్రాచలం పట్టణంలోని పాత ఎల్ఐసి కార్యాలయం ఎదురుగా ఉన్న ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కాబట్టి లిస్టులో తమ పేర్లు ఉన్న వారు వెంటనే సరిచూసుకుని ఏప్రిల్ 15లోపు లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలని, లేకపోతే పెన్షన్లు నిలిపివేయబడతాయని హెచ్చరించారు. అందువల్ల పెన్షనర్లు త్వరితగతిన చర్యలు తీసుకుని తమ పెన్షన్లు కొనసాగించుకోవాలని సూచించారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణి

**రన్ న్యూస్ జమ్మలమడుగు /కడప జిల్లా ప్రతినిధి** జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భూపేష్ రెడ్డి, పెద్దముడియం మండల అధ్యక్షులు ధని రెడ్డి సుబ్బ కొండ రెడ్డి సహకారంతో సీఎం సహాయ నిధి చెక్కులు భీమగుండం గ్రామానికి తేటనిల్ల శివుడు గత సంవత్సరం రోడ్డు ప్రమాదానికి గురైనప్పుడు



భీమగుండం గ్రామానికి విచ్చేసి పరామర్శించి సీఎం సహాయనిధి ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని మాటిచ్చారు ఈరోజు తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు చెక్కును పంపిణీ చేశారు భూపేష్ రెడ్డి, డీకే కొండారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము

## పార్టీ సేవలకు గుర్తింపుగా జనరల్ సెక్రటరీ పదవి

**మండల కాంగ్రెస్ నాయకుల చేత ఘన సన్మానం**



**రన్ న్యూస్ ,పెద్ద కొడప్‌గల్ :** కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీలో పెద్ద కొడప్‌గల్ మండలం జగన్నాథపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బామన్ బన్సీ లాల్ గారిని జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీగా నియమించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి గారు, మండల కాంగ్రెస్ నాయకులు కలిసి బామన్ బన్సీ లాల్ ఘనంగాసన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బామన్ బన్సీ లాల్ గారు పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.బామన్ బన్సీ లాల్ గారు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని, కార్యకర్తలతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండి పనిచేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చర్ల గిరిజన ప్రాంతాల్లో ఉత్తమ సేవలకు "బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇన్ ట్రైబల్ ఏరియా" విభాగంలో 3 అవార్డులు

**కొత్తగూడెం/చర్ల, ఏప్రిల్ 7 (రన్ న్యూస్):** 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రకటించిన అవార్డుల్లో గిరిజన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం విశిష్ట స్థానం సంపాదించింది. జిల్లా డీసీహెచ్ఎస్ డా. రవి బాబు పరిధిలోని వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) ఆసుపత్రులు అత్యధిక అవార్డులు సాధించడం విశేషం. గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన, సమయోచిత వైద్య సేవలు అందించడంలో చూపిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డులు లభించాయి. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఈ అవార్డుల ప్రదానం జరిగింది. కార్యక్రమంలో ఆరోగ్య కార్యదర్శి క్రిస్టినా, ఫ్యామిలీ & హెల్త్ కమిషనర్ సంగీత, టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌తో పాటు పలు విభాగాధిపతులు పాల్గొన్నారు. అవార్డులు అందుకున్న వారిలో సీహెచ్‌సీ పాల్వంచకు చెందిన డా శైలేష్ కుమార్ (ఆర్థో), డా



పి రామ్ ప్రసాద్ (అనస్తీషియా), ఏరియా హాస్పిటల్ భద్రాచలం నుంచి డా క్రపా విజయ్ (పెడియాట్రిక్స్), నర్సింగ్ ఆఫీసర్ కృష్ణవేణి ఉన్నారు. అలాగే ఏబీఏఎస్ సేవలలో ఎ విభాగంలో భద్రాచలం మెడికల్ సూపరింటెండెంట్ డా. రామకృష్ణకు గుర్తింపు లభించింది. ఏరియా హాస్పిటల్ మణుగూరు నుంచి నర్సింగ్ ఆఫీసర్ మానస, సీఎంఎస్ ఇంచార్జ్ ఫార్మాసిస్ట్ గ్రేడ్× ఏ. శారధ అవార్డులు అందుకున్నారు. అదనంగా భద్రాచలం, మణుగూరు, చర్ల



వంటి గిరిజన ప్రాంతాల్లో ఉత్తమ సేవలందించినందుకు "బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇన్ ట్రైబల్ ఏరియా" విభాగంలో డీసీహెచ్ఎస్ డా జీ రవి బాబు, సూపరింటెండెంట్లు రామకృష్ణ, గౌరీప్రసాద్, సాయి వర్ధన్‌లతో కలిసి మూడు అవార్డులు అందుకున్నారు. జిల్లా టీవీవీపీ ఆసుపత్రులు ఇప్పటికే పలు సందర్భాల్లో రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు పొందగా, ఈ తాజా అవార్డులు గిరిజన ప్రజలకు అందిస్తున్న ఉత్తమ వైద్య సేవలకు మరో గొప్ప గుర్తింపుగా నిలిచాయి.

## అకాల వర్షం వల్ల చర్ల మండల రైతులకు అధిక నష్టం



**చర్ల, ఏప్రిల్ 7(రన్ న్యూస్ ):** అకాలంగా కురిసిన వర్షాలు చర్ల మండలంలోని రైతులను తీవ్రంగా కలవరపెడుతున్నాయి. కోత దశకు చేరుకున్న పంటలు ఈ వర్షాలకు గురై భారీగా దెబ్బతిన్నాయి. వరి, మిర్చి, పత్తి వంటి ప్రధాన పంటలు నీటిలో మునిగిపోవడంతో రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. ఏడాది పొడవునా కష్టపడి పండించిన పంట ఒక్కసారిగా నాశనం కావడంతో రైతుల కష్టం వృథా అవుతోంది. రైతులు అప్పులు చేసి సాగు చేసిన పంటలు కోత దశలో ఉండగానే వర్షాలకు గురవడం వల్ల అప్పులు ఎలా తీర్చుకోవాలో అర్థం కాక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "ప్రతి సారి ప్రకృతి మోసం చేస్తోంది. ఈసారి పంట బాగుంటుందని ఆశించాం కానీ వర్షాలు మా ఆశలను చిదిమేశాయి" అని ఒక రైతు వాపోయాడు. మరొక రైతు మాట్లాడుతూ, "పంట నష్టంతో కుటుంబాన్ని పోషించడం కూడా కష్టంగా మారింది" అని అన్నారు. అకాల వర్షాల కారణంగా పంటలు నేలమట్టం కావడంతో పాటు నాణ్యత కూడా దెబ్బతింటోంది. దీని వల్ల మార్కెట్‌లో సరైన ధర రాకపోవడం రైతుల పరిస్థితిని మరింత క్లిష్టంగా మారుస్తోంది. పంటలపై పెట్టిన పెట్టుబడులు తిరిగి రాకపోవడంతో రైతులు ఆర్థికంగా కుంగిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. పంట నష్టం అంచనాలు వేగంగా పూర్తి చేసి, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీలు, బీమా చెల్లింపులు త్వరితగతిన అందించాలని కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి నష్టాలను తగ్గించేందుకు వాతావరణ హెచ్చరికలు, సాంకేతిక సాయం అందించాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## గ్రామ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేకు వినతిపత్రం



**చర్ల, ఏప్రిల్ 7(రన్ న్యూస్):** చర్ల మండలంలోని ఉప్పరిగూడెం గ్రామానికి చెందిన సర్పంచ్ సోయం నాగలక్ష్మి గ్రామ అభివృద్ధి దిశగా కీలక అడుగు వేస్తున్నారు. గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలంటూ స్థానిక ఎమ్మెల్యేను కలిసి మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామంలో కల్వర్ట్ ఎత్తు పెంపు, రోడ్ల మరమ్మతులు, గుట్టబోరు సమస్య, మల్లారం ప్రాంతంలో తాగునీటి కొరత వంటి సమస్యలు తీవ్రంగా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రంలో కోరారు. ఐటీడీఏ పీవో ను కూడా కలిసి గ్రామానికి అవసరమైన మౌలిక వసతులపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఎంతో నమ్మకంతో వారిని గెలిపించినందుకు గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ నాగలక్ష్మి తెలిపారు. గ్రామ సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్న ఆమెను గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.

## సారపాకలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ సర్పంచ్ శ్రీ కిషోర్ శివరామ్ నాయక్.

**బూర్గంపాడు ఏప్రిల్ 7 రన్ న్యూస్ ప్రతినిధి.** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర గృహ నిర్మాణ మరియు రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి , మరియు పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇందిరమ్మ ఇళ్లు" పథకం నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తోంది. ఇందులో భాగంగా, సారపాక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఇళ్లు లేని ప్రతి అర్హునికి గూడు కల్పించాలనే సంకల్పంతో సర్పంచ్ కిషోర్ శివరామ్ నాయక్ పెండింగ్‌లో ఉన్న పట్టాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేశారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు పట్టాలను అందజేస్తున్నారు. ముత్యాలమ్మ పేట వాసికి అందిన సొంతింటి భరోసా ఈ పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ముత్యాలమ్మ పేట ప్రాంతానికి చెందిన ఆదిమూలం వెంకటేశ్వర్లు ప్రభుత్వం తరపున



ఇందిరమ్మ ఇళ్ల పట్టాను అందజేయడం జరిగింది. ఏళ్ల తరబడి సొంత గృహం కోసం ఎదురుచూస్తున్న సామాన్యులకు, ప్రభుత్వ చొరవతో నేడు భరోసా లభిస్తోంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ.

## కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం...

కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ
ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా లబ్ధిదారులకు సాయం
29 మందికి రూ. 29 లక్షలకు పైగా ఆర్థిక సహాయం
కరకగూడెం ఎంఆర్ఓ కార్యాలయంలో కార్యక్రమం
పేద కుటుంబాల వివాహాలకు ప్రభుత్వం అండ
ఎమ్మెల్యే,అర్హులందరికీ పథకాల లబ్ధి అందిస్తాం..
కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, నాయకులు,పెద్ద ఎత్తున హాజరైన గ్రామస్తులు, కార్యకర్తలు...

**కరకగూడెం, ఏప్రిల్ 7 ( రన్ న్యూస్)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని ఎం ఆర్ఓ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ పథకాల కింద చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 29 మంది లబ్ధిదారులకు రూ. 29,03,364 విలువైన ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన అమ్మాయిల వివాహాలకు ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. ఈ పథకాల ద్వారా పేద కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గుతుందని పేర్కొన్నారు. ప్రతి అర్హుడైన లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల



లబ్ధి చేకూరేలా కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ దినేష్ కుమార్, ఎంఆర్ఓ, ఎంపీడీఓ, ఎంఈఓ, ఎంపీఓ, హౌసింగ్ ఏఈ, ఏపీఎం తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, , రాందాస్ నాయక్, జలగం క్రిష్ణ, పోలేబోయిన తిరుపతయ్య, నాగబండి తదితరులు పాల్గొన్నారు. ఇంకా సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లు, రెవెన్యూ మరియు పంచాయతీ అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు, వికార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు, అభిమానులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు....

## అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఏర్పాటు



చర్లలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలకు భారీ ఏర్పాట్లు

**చర్ల, ఏప్రిల్ 7(రన్ న్యూస్):** భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసినట్లు సమన్వయకర్త కొంగూరు రమణారావు, కమిటీ గౌరవ అధ్యక్షులు దొడ్డా ప్రభుదాస్, కొంగూరు నరసింహారావు, అంబేద్కర్ నిర్మాణ కమిటీ అధ్యక్షులు తడికల లాలయ్య, కార్యదర్శి మచ్చ రామారావు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా తోటమల్ల రమణమూర్తి, కార్యదర్శిగా బందెల చంటి, ఉపాధ్యక్షులుగా మచ్చ రాజా, ఏడెల్లి గణపతి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా కాళ్ళ కృష్ణ, ముసలి సతీష్, కోశాధికారులుగా మచ్చా వీరభద్రం, మోతుక్కూరి ప్రభాకర్‌లను ఎంపిక చేశారు. కమిటీ సభ్యులుగా కనుక భద్రం, నల్లగట్ల నరసింహమూర్తి, తోటమల్ల వరప్రసాద్, అలవాల కృష్ణ, తోటమల్ల విజయరావు, చెన్నం రామ్మూర్తి, గుద్దేటి నాగరాజు, బిశ్వాస్ గోపాల్, తడికల నరేష్, పాముల సాంబశివరావు, కారంపూడి సాల్మన్, రూంజా సుమన్, కొంగూరు సత్యనారాయణ, మేడబత్తిని గోవర్ధన్, నిట్ట అబ్బులు, తడికల బుల్లబ్బాయి, నల్లగట్ల ప్రేమ్ సాగర్, రావులపల్లి చంటి, చింతల భాస్కర్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ నెల 14న జరగనున్న అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ జయంతి కార్యక్రమం అనంతరం భోజన సౌకర్యాలు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## నాయి బ్రాహ్మణుల సమస్యలపై మండల తహశీల్దార్ కి వినతి పత్రం



**చర్ల, ఏప్రిల్ 7 (రన్ న్యూస్):** చర్ల మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి తోటపల్లి మాధవరావు ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షుడు కడియాల సత్యనారాయణ ఆదేశాల మేరకు నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోసం మంగళవారం చర్ల మండల తహసీల్దార్‌కి వినతి పత్రం అందిజేసారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ్రు హరీష్, మండల కార్యదర్శి సుంకరి రాజేష్, ముక్కాల ఫిలిప్స్, తోటపల్లి సాయి, కొయ్యల గౌరయ్య, తోటపల్లి జయంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు నాయి బ్రాహ్మణుల ఐక్యత మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

## కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కుల పంపిణీ.



**రన్ న్యూస్ :వికారాబాద్:** దౌల్తాబాద్: మండల కేంద్రంలో స్థానిక ఫంక్షన్ హాల్లో మంగళవారం నాడు నిర్వహించిన కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో బాగంగా సీఎం రేవంత్ రెడ్డి, సోదరుడు ఏ.తిరుపతి రెడ్డి, అధికారులు, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, తహశీల్దార్ గాయత్రి,చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు.సుమారు 82 చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం 62 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అధికారులు డీటీ,వెంకట చారి,ఆర్ఐ,సునీల్,కొడంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్,మాజీ ఎంపీపీ విజయ్ కుమార్,ఆయా గ్రామాల జిపిఓ,లు అర్షద్,నాగరాజు, అంజిలయ్య,గోవింద్,బిచప్ప,శ్రీశైలం, రాజు,పద్మ,నవణిత, దౌల్తాబాద్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,మరియు ఆయా గ్రామాల సర్పంచ్లు శ్రీకాంత్ రెడ్డి, ప్రమోద్ రావ్, కూర రాజు,రోజారమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్ రావ్,వెంకట్ రెడ్డి,వీరన్న,సత్యపాల్,నర్సప్ప,దస్తప్ప, కోటం రాములు,తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన చట్టాల అమలులో నిర్లక్ష్యం చేస్తున్న తహశీల్దార్ పై విమర్శలు

గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ డిమాండ్



**చర్ల, ఏప్రిల్ 7(రన్ న్యూస్):** చర్ల తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావును తక్షణమే బదిలీ చేయాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన తాసిల్దారుల బదిలీలలో చర్ల తాసిల్దార్‌ను కూడా మార్చి ఉంటే బాగుండేదని ప్రజలు భావించినట్లు తెలిపారు. షెడ్యూల్ ప్రాంతమైన చర్లలో గ్రావెల్, మట్టి, ఇసుక అక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయని, అలాగే ఎల్‌టీఆర్ 1/70 చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ భూములపై అక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ విషయాలపై ఆదివాసి సంఘాలు ఫిర్యాదులు చేసినా నెలలు గడిచినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. మండల మేజిస్ట్రేట్‌కు ఫిర్యాదులు ఇచ్చినప్పటికీ తాసిల్దార్ వాటిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. తాసిల్దార్ కళ్ల ముందే చట్ట ఉల్లంఘనలు జరుగుతున్నప్పటికీ స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రజలకు, ప్రజా సంఘాలకు జవాబుదారితనం లేకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. గతంలో పనిచేసిన తాసిల్దార్ వీరెల్లి నాగేశ్వరరావు కాలంలో అక్రమాలపై కఠిన చర్యలు తీసుకున్నారని గుర్తుచేశారు. ప్రస్తుతం మాత్రం రాత్రింబవళ్లు అక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. షెడ్యూల్ ప్రాంతాల్లో గిరిజన చట్టాల అమలు నిర్లక్ష్యం అవుతోందని, జిల్లా కలెక్టర్ తక్షణ చర్యలు తీసుకుని బాధ్యతగల తాసిల్దార్‌ను నియమించాలని కోరారు.

## పరిశ్రమలు, విద్యుత్, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడి ప్రతిపాదనలపై ఎస్ఐపీబీ సమావేశంలో చర్చ



**రన్ న్యూస్ అమరావతి ప్రతినిధి** 16 వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం నేడు అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగింది. పరిశ్రమలు, విద్యుత్, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడి ప్రతిపాదనలపై ఎస్ఐపీబీ సమావేశంలో చర్చ జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేష్, కె.అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేష్, పి.నారాయణ, వాసంశెట్టి సుభాష్, బీసీ జనార్ధన్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి అభయహస్తం రేంజర్ తేజస్వి

బాధితులకు ఆర్థిక సాయం..
మంచి మనసున్న రేంజర్ తేజస్వి
ఆపదలో ఉన్నవారికి అభయహస్తం
నిరుపేద కుటుంబానికి సాయం,మానవత్వం చాటుకున్న అధికారి,సేవా కార్యక్రమాల్లో ముందున్న తేజస్వి ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించిన రేంజర్
"నేనున్నాను" అంటూ అండగా నిలిచిన తేజస్వి
బాధిత కుటుంబానికి ధైర్యం నింపిన సహాయం,విధి నిర్వహణతో పాటు సేవలోనూ ముందుండే తేజస్వి
ఆదర్శంగా నిలిచిన బయ్యారం రేంజర్...

**కరకగూడెం, ఏప్రిల్ 7 ( రన్ న్యూస్)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం: ఆపదలో ఉన్నామంటే చాలు "నేనున్నాను" అంటూ ముందుకు వచ్చి సహాయం చేసే మంచి మనసున్న అధికారిణిగా బయ్యారం రేంజర్ తేజస్వి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. విధి నిర్వహణలో క్రమశిక్షణతో పాటు సేవా కార్యక్రమాల్లోనూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆమె, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యమవుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. తాజాగా కరకగూడెం మండల పరిధిలోని ఒక నిరుపేద కుటుంబం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న విషయం తెలిసిన వెంటనే తేజస్వి స్పందించారు. ఎలాంటి ఆహ్వానం లేకుండానే స్వచ్ఛందంగా ముందుకొచ్చి, తన వంతుగా ఆర్థిక సహాయం అందించారు. ఆమె చూపిన ఈ మానవత్వం కుటుంబానికి ఆపన్నహస్తంగా నిలిచింది. ఈ సహాయం కేవలం డబ్బుతో మాత్రమే పరిమితం కాకుండా, ఆ కుటుంబానికి ధైర్యాన్ని, నమ్మకాన్ని కూడా నింపింది. "మా సమస్యను తన సమస్యగా భావించి సహాయం చేసిన తేజస్వి మేడం మా కోసం దేవుడిలా వచ్చారు" అంటూ కుటుంబ సభ్యులు భావోద్వేగంతో కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగిగా బాధ్యతలు నిర్వర్తించడమే కాకుండా, సమాజానికి సేవ చేయాలనే తపనతో ముందుకు సాగుతున్న తేజస్వి లాంటి అధికారులు సమాజానికి ఆదర్శప్రాయులు. ఆమె చేసిన చిన్న సహాయం కూడా పెద్ద మార్పును తీసుకురాగలదనే విషయాన్ని మరోసారి నిరూపించింది. ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల మనసులు గెలుచుకుంటూ, "మంచి మనసున్న మా రాణి"గా పేరు పొందుతున్న తేజస్వి, భవిష్యత్తులో కూడా



మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు...

# బ్లాకులో గ్యాస్ సిలిండర్ లను అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు.

**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఏప్రిల్ 7.** తేదీ : 07.04.2026 ఉదయం సుమారు సమయం 9.30 గంటలకు మహాలక్ష్మి ఏజెన్సీ గ్యాస్ ఖానాపూర్ మండలం వరంగల్ జిల్లా కు సంబంధించిన డెలివరీ బాయ్ సతీష్ టాటా ఏసీ ట్రాలీ నెం. ఏపీ 36 టిబి 3767 వాహనములో మొత్తం 32 గ్యాస్ సిలిండర్లు (17 ఫుల్, 15 ఖాళీ ) బతుకమ్మ ఘాట్ నెక్కొండ రోడ్ గూడూరు నందు 5 సిలిండర్లు కస్టమర్స్ కి కాకుండా బయట బ్లాక్ మార్కెట్ నందు అమ్ముతుండగా ఎన్ఫోర్స్మెంట్ సీఐ వసంత్ కుమార్ రెడ్ హ్యాండెడ్ పట్టుకుని డిప్యూటీ తహసీల్దార్ (సి ఎస్), మహబూబాబాద్ కి అప్పగించడం జరిగింది. తదుపరి విచారణలో టాస్కోఫోర్స్ ఓఎస్ డి ప్రభాకర్, లక్ష్మా రెడ్డి, సీఐ వసంత్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ (సి ఎస్), గూడూరు ఎస్సైగిరిధర్ రెడ్డి కేసు నమోదు చేసి గ్యాస్ సిలిండర్లను తగు భద్రత నిమిత్తం రాజ్యలక్ష్మి ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ, కేసముద్రం



కు కలెక్టర్ (సి ఎస్) తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు సేఫ్ కస్టడీ కి అప్పగించడం జరిగింది.

# ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలను ఆకస్మిక తనిఖీచేసిన జిల్లా కలెక్టర్







**హన్మకొండ, ఏప్రిల్ 7 రన్ న్యూస్** హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మంగళవారం హన్మకొండలోని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలను ఆకస్మికంగా సందర్శించి, ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను సమగ్రంగా పరిశీలించారు. మొదటగా ఓపీ కౌంటర్ల వద్ద సేవల పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్, రిజిస్టర్ల నిర్వహణపై సమీక్ష చేశారు. అనంతరం ఫార్మసీని తనిఖీ చేసి, ఔషధాల నిల్వలు, పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా లేబర్ రూమ్, వార్డులు ఇతర విభాగాలను సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. కొన్ని వార్డుల్లో స్వల్పంగా శుభ్రత లోపం గమనించిన కలెక్టర్, వెంటనే శుభ్రత ప్రమాణాలను మెరుగుపరచాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు.వైద్య సేవల అమలు విధానంపై వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్, రోగులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి అందుతున్న సేవలపై అభిప్రాయాలను సేకరించారు. వైద్య సిబ్బంది విధులకు సమయానికి హాజరు కావడంతో పాటు, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఆసుపత్రి క్యాంటీన్‌ను కూడా పరిశీలించిన కలెక్టర్, ఆహార పదార్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా వంట నూనెను పునర్వినియోగం చేయవద్దని హెచ్చరించారు.మొత్తం ఆసుపత్రి నిర్వహణను మరింత సమర్థవంతంగా, శుభ్రతతో నిర్వహిస్తూ, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, ఆర్ఎంఓ డాక్టర్ మంజుల, డ్యూటీ డాక్టర్లు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మైనింగ్ క్వారీల నిర్వహణ, ప్రధాన ఖనిజ బ్లాకుల కార్యాచరణ,

భూ షెడ్యూల్/వర్గీకరణ/కడాస్ట్రల్ ప్రత్యేకతలతో పాటు రెవెన్యూ
ఎన్ఓసి ల సమస్యలుతదితర అంశాలపై
జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి , జేసీ డా. నిధి మీనా,
రాజంపేట సబ్ కలెక్టర్ భావనలతో కలిసి సంబంధిత
అధికారులతో జిల్లా స్థాయి స్క్రీనింగ్ కమిటీ సమావేశం

**రన్ న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** మంగళవారం కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాలులో జిల్లాలో మైనింగ్ క్వారీల నిర్వహణ, ప్రధాన ఖనిజ బ్లాకుల కార్యాచరణ, భూ షెడ్యూల్/వర్గీకరణ/కడాస్ట్రల్ ప్రత్యేకతలతో పాటు రెవెన్యూ ఎన్ఓసి ల సమస్యలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి , జేసీ డా. నిధి మీనా, రాజంపేట సబ్ కలెక్టర్ భావనలతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి స్క్రీనింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో విరివిగా ఉన్న ఖనిజ నిక్షేపాలను ఆర్థిక వనరుగా సద్వినియోగం చేసుకోవడంలో ప్రత్యేక దృష్టి సారించాల్సిన బాధ్యత మైనింగ్ అధికారులపై ఉందన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఎన్ని గనులు నిర్వహణలో ఉన్నాయి..? నిర్వహణలో ఉన్న అన్ని క్వారీలకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా..? నిబంధనలకు లోబడి నిర్వహణలో ఉన్నాయా..? అన్ని రకాల భద్రతా ప్రమాణాలను



పాటిస్తున్నారా..? సామాజిక బాధ్యత, వార్షిక రాబడి, తదితర అంశాలపై సమీక్షించి పలు ఆదేశాలు జారీ చేశారు.

# హిందూ ధర్మ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం

**వరంగల్ జిల్లా రన్ న్యూస్** తిలక్ బస్తీకి చెందిన హిందూ ధర్మ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో, "హిందూ ధర్మ సమ్మేళనం" పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం 7 ఏప్రిల్ 2026 మంగళవారం సాయంత్రం 6 గంటలకు, శ్రీ కాశీ విశ్వేశ్వర రంగనాథ స్వామి ఆలయం ముందు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి హిందూ ధర్మ సమ్మేళన సమితి అధ్యక్షులు గోనె జగదీశ్వర్ , అధ్యక్షులు కృష్ణాకర్ రాజు , ప్రధాన కార్యదర్శి ములుకుంట్ల విష్ణు కోశాధికారి మండల చంద్రశేఖర్ చామర్తి ప్రభాకర్ సముద్రాల పరమేశ్వర్ తౌటం తిరుమలేశ్ , కొమురయ్య పైథా ఆనంద్, మడిపల్లి నాగరాజు గౌడ్, గుర్రం ప్రభాకర్ మాతృమూర్తులు హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు తెలియజేసినదేమనగా, 18 ఏప్రిల్ 2026న సాయంత్రం 5:30 గంటలకు ఇదే ప్రాంగణంలో హిందూ ధర్మ సమ్మేళనం నిర్వహించబడనుందని తెలిపారు. ఈ సమ్మేళనం ద్వారా హిందూ ధర్మ విలువలు, సంప్రదాయాల పరిరక్షణ సామాజిక ఐక్యతను పెంపొందించడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రత్యేకంగా, జోగులాంబ గద్వాల అమ్మవారి ఆలయంలో పూజ చేయించబడిన గాజులు కుంకుమను సమ్మేళనానికి హాజరయ్యే స్త్రీలకు అందజేయనున్నట్లు తెలిపారు.



ఈ కార్యక్రమానికి హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సమితి సభ్యులు పిలుపునిచ్చారు.

## వరల్డ్ హెల్త్ డే సందర్భంగా చర్ల పీహెచ్‌సీలో అవగాహన ర్యాలీ





**చర్ల, ఏప్రిల్ 7 (రన్ న్యూస్):** మంగళవారం వరల్డ్ హెల్త్ డే సందర్భంగా చర్ల (కొయ్యూరు) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా ప్రజలకు ఆరోగ్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హారిక మాట్లాడుతూ "ఆరోగ్యమే మహాభాగ్యం" అని పేర్కొన్నారు. ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, ముఖ్యంగా 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రోజూ కనీసం అరగంట వ్యాయామం చేయడం, నడక అలవాటు చేసుకోవడం ద్వారా అనేక వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చని తెలిపారు. మద్యం సేవించడం, పొగాకు నమలడం, సిగరెట్ తాగడం వంటి చెడు అలవాట్లు అనేక వ్యాధులకు కారణమవుతాయని, ఇవి అవయవాలపై తీవ్ర ప్రభావం చూపి ప్రాణాపాయం కలిగిస్తాయని హెచ్చరించారు. అందువల్ల మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. అలాగే దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగీ వంటి వ్యాధులను నివారించేందుకు దోమతెరలు వాడాలని తెలిపారు. టీ-హబ్ ద్వారా నిర్వహించే రక్త పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, 30 సంవత్సరాలు పైబడిన వారు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకొని అవసరమైన మందులు తీసుకోవాలని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల సాధారణ పరీక్షలు, మందులు ఉచితంగా అందుబాటులో ఉన్నందున ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఇదిలా ఉండగా, చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన ల్యాబ్ టెక్నీషియన్ బి. గోపి, ఆశా కార్యకర్త గంధం విజయలక్ష్మి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా 'బెస్ట్ ఎంప్లాయి', 'బెస్ట్ ఆశా కార్యకర్త' అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ హారిక మాట్లాడుతూ ఈ అవార్డులు మన పీహెచ్‌సీకి రావడం గర్వకారణమని అన్నారు. టీ-హబ్ పరీక్షల్లో జిల్లా స్థాయిలో ముందంజలో ఉండటానికి గోపి చేసిన సేవలను ప్రశంసించారు. అలాగే ఆశా కార్యకర్త గంధం విజయలక్ష్మి అధిక జనాభా ఉన్న ప్రాంతాన్ని కవర్ చేయడం, గర్భిణీల నమోదు, టీకాల అమలు, టిబి కేసుల ఫాలోఅప్, గౌట్ డెలివరీ మోటివేషన్ వంటి సేవల్లో చురుకుగా పనిచేసి ఈ అవార్డు అందుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు కలిసి అవార్డు గ్రహీతలను అభినందించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ జిల్లా ఏప్రిల్ 7, 2026 రన్ న్యూస్** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. వరంగల్ నగరంలోని ఇందిరా నగర్ (గరీబ్ నగర్) జిడబ్ల్యుఎంసి 16వ వార్డులో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను సందర్శించిన కలెక్టర్, పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణం ఎంతవరకు పూర్తయ్యింది, ఇప్పటివరకు ఎంతమేర నిధులు విడుదలయ్యాయి అనే విషయాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్మాణ పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 20 నుండి 26 వరకు సామూహిక గృహప్రవేశ కార్యక్రమాలను నిర్వహించనున్న నేపథ్యంలో, లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఇందిరమ్మ ఇళ్ల జిల్లా నోడల్ అధికారి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, హౌసింగ్ డి.ఇ. విష్ణువర్ధన్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎల్ ఫ్ ఎల్,హెచ్ ఎం లను సూపర్వైజర్ గా నియమించాలి.

పత్తి నర్సింహారెడ్డి



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఏప్రిల్ 7.** జనాభా సేకరణ లో భాగంగా ఏప్రిల్ మూడవ వారం లో ఎన్యుమరేటర్లకు సూపర్వైజర్లకు మండలాల వారీగా శిక్షణ అందించనున్నారు. జనగణన 2027 ప్రక్రియలో మే 11నుంచి తొలిదశ ప్రారంభం కానుంది.జూన్ 9వ తేదీ వరకు ఎన్యుమరేటర్లు సూపర్వైజర్స్ క్షేత్రస్థాయిలో సర్వేచేయనున్నారు. గ్రామపంచాయతీలు, పట్టణాలు నగరాలు మునిసిపాలిటీల్లో జనగణన సర్వే జరగనుంది. వీటి పరిధిలోని గృహాలను గుర్తించేందుకు క్షేత్రస్థాయి సర్వేలో పాల్గొనే ముఖ్యమైన ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం చేస్తున్నారు ప్రతీ 800 జనాభాకు ఒక ఎన్యుమరేటర్ అవసరమని భావిస్తున్నారు. ప్రతీ ఆరుగురు ఎన్యుమరేటర్లకు ఒక సూపర్వైజర్ ను నియమించనున్నారు. ఇందులో భాగంగా ప్రాథమిక పాఠశాలలో పనిచేయుచున్న ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం లను ఎన్యుమరేటర్లకు బదులుగా సూపర్వైజర్లుగా నియమించాలి అని ప్రాథమిక పాఠశాల పాపయ్యపేట ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ పత్తి నరసింహారెడ్డి చె న్నారావు పేట తహసిల్దార్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు.

## ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం పద్మాక్షి రోడ్ హనుమకొండ



**హనుమకొండ రన్ న్యూస్** పద్మాక్షి రోడ్ హనుమకొండ నందు స్వామివారికి ఉదయం పంచామృత అభిషేకము అర్చన బంతిపూల అలంకరణ చేయనైనది దేవాలయ అర్చకులు ఆరుట్ల రామాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించినది 12 గంటలకు భజన కార్యక్రమం అనంతరము బిక్ష ఏర్పాట్లు చేయనిది దాదాపు 300 మందికి ప్రతినిత్యము బిక్ష ఏర్పాటు చేస్తున్నాము భక్తుల సహాయ సహకారాలతో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించుచున్నాము అన్నదాన కమిటీ అధ్యక్షులు గందె కృష్ణ ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవికుమార్ కర్రు దశరథ్ కుమార్ మొగులయ్య సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# 48 లక్షలతో 44వ డివిజన్లో పలు అభివృద్ధి పనులు శంకుస్థాపనలి

**వర్ధన్నపేట రన్ న్యూస్** వర్ధన్నపేట నియోజకవర్గం 44వ డివిజన్ అల్లిపురంలో 44వ డివిజన్ అధ్యక్షులు రాజారపూ స్వామి ఆధ్వర్యంలో సిసి రోడ్ డ్రైనేజ్ స్మశాన వాటిక శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు విచ్చేసి కొబ్బరికాయ కొట్టి శిలాఫలక ఆవిష్కరణ చేసి అభివృద్ధి పనులు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.రాష్ట్రంలో ప్రజల సంక్షేమం, గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన ప్రాథమిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, స్మశాన వాటికలు వంటి మౌలిక సదుపాయాలు ప్రజల రోజువారీ జీవన విధానానికి ఎంతో కీలకమని, అందుకే ఈ పనులను ప్రాధాన్యతగా చేపడుతున్నామని చెప్పారు.అల్లిపురం గ్రామంలో స్మశాన వాటిక వద్ద సరైన సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఆ సమస్యను పరిష్కరించేందుకు రూ.18 లక్షలతో మౌలిక సదుపాయాల కల్పన చేపడుతున్నామని తెలిపారు. ఈ పనులు పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారుతాయని చెప్పారు. అదే విధంగా గ్రామంలో పలు ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతినడం, డ్రైనేజీల కొరత కారణంగా వర్షాకాలంలో నీటి నిల్వలు ఏర్పడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని రూ.30 లక్షల నిధులతో రోడ్లు డ్రైనేజీల నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు.గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు పింఛన్లు అర్హులైన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ కార్పొరేటర్ జలగం అనిత రంజిత్.బట్టుపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు జక్కుల సదానందం కాజీపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సారం పెల్లి శ్రీనివాస్ రెడ్డి 43వ డివిజన్



కాంటెస్ట్ కార్పొరేటర్ మడుగుల రాజ్ కుమార్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ నక్క కొమురెల్లి యాదవ్ 44 డివిజన్ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి భేటీకి సన్నాహాలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి:

మండల అధ్యక్షుడు చింతలపూడి శేఖర్



**రన్ న్యూస్ ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా । 07-04-2026** రేపు అనగా 8-04-2026 బుధవారం రోజున ఖమ్మం పార్లమెంటు సభ్యుడు రామసహాయం రఘురాం రెడ్డి ఉదయం 9 గంటలకు విద్యానగర్‌లో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయానికి చేరుకోనున్నారు. ఈ సందర్భంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి కీలక భేటీ నిర్వహించనున్నారు. ఈ భేటీలో మండల పరిధిలోని అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు, రెవిన్యూ సంబంధిత అంశాలపై చర్చ జరిగే అవకాశముందని సమాచారం. ఈ నేపథ్యంలో సుజాతనగర్ మండలంలో రాజకీయంగా చురుకుదనం పెరిగింది. నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశముంది. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతలపూడి శేఖర్ పిలుపునిచ్చారు. మండలానికి చెందిన కార్పోరేటర్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## 252.93 కోట్లతో అగ్నిమాపక శాఖ ఆధునీకరణ చేపట్టి రూ.33.25 కోట్ల విలువైన వాహనాలు,

అగ్నిమాపక పరికరాలను నేడు అమరావతి పరేడ్ గ్రౌండ్ నుంచిప్రారంభించారు.



**రన్ న్యూస్ అమరావతి ప్రతినిధి** అగ్నిమాపక శాఖ నూతన వాహనాలు, పరికరాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు అమరావతి పరేడ్ గ్రౌండ్ నుంచిప్రారంభించారు. రూ.252.93 కోట్లతో అగ్నిమాపక శాఖ ఆధునీకరణ చేపట్టి రూ.33.25 కోట్ల విలువైన వాహనాలు, అగ్నిమాపక పరికరాలు సమకూర్చారు. ఈ కార్యక్రమంలో హోమ్ మంత్రి వంగలపూడి అనిత, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, అగ్నిమాపక శాఖ డీజీ పీవీ రమణ, హోంశాఖ ముఖ్యకార్యదర్శి కుమార్ విశ్వజిత్, పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు. నాయుడు నేడు అమరావతి పరేడ్ గ్రౌండ్ నుంచి ప్రారంభించారు. రూ.252.93 కోట్లతో అగ్నిమాపక శాఖ ఆధునీకరణ చేపట్టి రూ.33.25 కోట్ల విలువైన వాహనాలు, అగ్నిమాపక పరికరాలు సమకూర్చారు. ఈ కార్యక్రమంలో హోమ్ మంత్రి వంగలపూడి అనిత, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, అగ్నిమాపక శాఖ డీజీ పీవీ రమణ, హోంశాఖ ముఖ్యకార్యదర్శి కుమార్ విశ్వజిత్, పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో సరదా కోసం ఈతకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోకండి

ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఐపీఎస్.,
పిల్లలు ఈతకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు
తీసుకోవాలని కోరిన జిల్లా ఎస్పీ



**రన్ న్యూస్ ప్రకాశం జిల్లా ప్రతినిధి** పరీక్షలు ముగిసి వేసవి సెలవులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులు, చిన్నారుల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంగళవారం ఒక ప్రకటనలో జిల్లా ఎస్పీ కోరారు. సరదా కోసం పిల్లలు, యువకులు గ్రామాలు, పట్టణాల శివార్లలోని కుంటలు, చెరువులు, కాలువలు, బావుల వద్దకు లేదా ఈతకు వెళ్లకుండా జాగ్రత్తపడాలని సూచించారు. గతంలో ఇలాంటి ప్రమాదకర జలాశయాల్లోకి వెళ్లి పలువురు మృత్యువాత పడి కుటుంబాలకు తీరని విషాదం మిగిల్చిన సంఘటనలు ఉన్నాయని ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలఉజ్వలభవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు నిరంతరం నిఘా ఉంచాలని కోరారు.ఈతకు వెళ్లే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే సరదాగా వెళ్లిన పిల్లలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. వేసవి సెలవుల్లో పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారో తల్లిదండ్రులు గమనిస్తూ, వారు ఈతకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఈత రాకపోతే కలిగే ప్రమాదాల గురించి చిన్నారులకు అవగాహన కల్పించాలనిసూచించారు. జలాశయాలు, బావులు, కాలువలు, చెరువులు, కుంటల్లో ఈత కొట్టేముందు, ఈత తెలిసిన వారు కూడా నీటి లోతును కర్రల సాయంతో ముందుగా పరిశీలించుకోవాలన్నారు. నీటి ప్రవాహ వేగం ఎక్కువగా ఉంటే ఈతకు వెళ్లకూడదని, విహారయాత్రలు లేదా తీర్థయాత్రలకు వెళ్లినప్పుడు లోతు తక్కువగా ఉన్న ప్రదేశాల్లోనే స్నానం చేయాలని, లోపలికి వెళ్లరాదని, ఈత రాకపోయినా స్నేహితులు బలవంతం చేయకూడదని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో చెరువులు, కొలనులు, జలపాతాలు, నీటి కుంటలు, ఏరుల వద్దకు ఎవరూ ఈతకు వెళ్లకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. చెరువులు,బావులు, కాలువల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, నీటి లోతును తెలియజేసే సూచనలు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట ముళ్ల కంచెలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే చిన్నారులు ఈతకు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులనుఆదేశించారు.ఏదైనా అత్యవసర పరిస్థితి లేదా ప్రమాదం సంభవించిన వెంటనే డయల్ 112 కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు.

## రద్దీగా ఉన్న బస్సులలో ఆడవారి మేడలలోని,బ్యాగులలోనిబంగారు ఆభరణాలను దొంగతనము చేసే దొంగలను అరెస్ట్ చేసిన చాపాడు పోలీసులు

35 గ్రాముల తూకము గల రెండు బంగారు
చైన్లు (వాటి విలువ సుమారు
రూ.4,79,000/- రూపాయలు) స్వాధీనం
చేసుకున్నట్లుమీడియా సమావేశంలో వివరాలు
వెల్లడించిన మైదుకూరు రూరల్ సి.ఐ
శివశంకర్



**రన్ న్యూస్ మైదుకూరు/కడప జిల్లా ప్రతినిధి** 08.02.2026 వ తేదీ మధ్యాహ్నం సుమారు 04.20 గంటల సమయంలో కాకుమాను సరోజ వయస్సు 75 సంవత్సరాలు, భర్త సత్యనారాయణ, వైఎంఆర్ కాలనీ, ప్రొద్దుటూరు అను ఆమె ప్రొద్దుటూరు నుండి కడపకు ఞాూాఞజ బస్సు లో ప్రయాణిస్తుండగా గుర్తు తెలియని నిందితులు ఆమె మెడలో ఉన్న ఒక బంగారు గొలుసును అపహరించి చాపాడు సెంటర్ వద్ద దిగిపోయారు. అపహరించబడిన బంగారు గొలుసు బరువు సుమారు 15 గ్రాములు, ఈ ఘటనపై న చాపాడు పోలీస్ స్టేషన్ నందు క్రైం నెం.27/2026, ఖ/ూ 303(2) దీచీూ కేసు నమోదు చేయబడింది.19.03.2026 న మైదుకూరు బస్ స్టాండ్ నందు వంగూరులక్షుమ్మ, వయస్సు 65 సంవత్సరాలు భర్త కోటయ్య తిప్పిరెడ్డిపల్లె గ్రామం, మైదుకూరు మండలం అను ఆమె తన గ్రామానికి వెళ్ళుటకు బస్సు ఎక్కే క్రమములో ఆమె యొక్క బ్యాగులో నుండి ఒక పర్సులోని 20 గ్రాముల బంగారు చైను దొంగాలించినట్లుగా ఫిర్యాదు ఇచ్చినందున, సదరు విషయమై మైదుకూరు అర్బన్ పోలీస్ స్టేషన్ నందు క్రైం నెం.74/2026 ఖ/ూ303(2) దీచీూ గా నమోదు చేయడము అయినది. కడప జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, మైదుకూరు ఎస్డిపిఓ అయిన జి.రాజేంద్ర ప్రసాద్ , మైదుకూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జె.శివ శంకర్ ఆధ్వర్యంలో చాపాడు పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు అయిన కె. చిన్న పెద్దయ్య , సిబ్బంది ఈ రోజు అనగా 07. 04.2026 వ తేదీన ఉదయం 9.00 గంటల సమయం లో పై కేసులో మీూ ాటటవఅవతీం గురించి రాబడిన ఖచ్చితమైన సమాచారం మేరకు చాపాడు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు అయిన కె. చిన్న పెద్దయ్య,, వారి సిబ్బంది రద్దీగా ఉన్న బస్సులలో ఆడవారిమేడలలోని,బ్యాగులలోని బంగారు ఆభరణాలను దొంగతనము చేసే మొత్తం 6 మంది ముద్దాయిలను 2 కేసులలో అరెస్టు చేసి వారి వద్ద నుండి 35 గ్రాముల తూకము గల రెండు బంగారు చైన్లు (వాటి విలువ సుమారు రూ.4,79,000/- రూపాయలు) ను స్వాదీనం చేసుకోవడమైనది. అరెస్ట్ చేసిన ముద్దాయిలను రిమాండుకు పంపబడును.ముద్దాయి ల వద్ద నుండి సాదీనం చేసుకున్న చోరి సొత్తు వివరాలు:- 35 గ్రాముల తూకము గల రెండు బంగారు చైన్లు (వాటి విలువ సుమారు రూ.4,79,000/- రూపాయలు) సదరు ముద్దాయులు చాపాడు మరియు మైదుకూరు నందు నేరాలకు పాల్పడినట్లుగా విచారణలో తెలిసినది. రద్దీగా ఉన్న బస్సులలో ఆడవారిమేడలలోని, బ్యాగులలోని బంగారుఆభరణాలనుదొంగతనము చేసేముద్దాయి ల వివరాలు :- ఎం. విజయ్, వయస్సు 32 సం., తండ్రి మూకయ్య, వృత్తి మెకానిక్ కె. మారియప్పన్, వయస్సు 24 సం., తండ్రి కర్పస్వామి, వృత్తి ఆటో డ్రైవర్ మణికందన్, వయస్సు 26 సం., తండ్రి మారిసెల్వం, వృత్తి డ్రైవర్ ఎం. లక్ష్మి, వయస్సు 40 సం., భర్త విజయ్, మారిస్వరి, వయస్సు 28 సం., భర్త మణికందన్, ఎం.విజయ,వయస్సు 28 సం., భర్త మాడ స్వామి పైన పేర్కొన్న నిందితులందరూ తమిళనాడురాష్ట్రము,తుత్తుకూడి జిల్లా, కోవిల్పట్టి ప్రాంతానికి చెందినవారు.

## జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో ఆర్ & ఆర్ ప్రక్రియలో భాగంగా పరిహారం పంపిణీ,

పునరావాసం విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత ఇరిగేషన్ ఉన్నతాధికారులను ఆదేశించారు.



**రన్ న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** మంగళవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో ఆర్ & ఆర్ పెండింగ్ పనులపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జేసీ డా. నిధి మీనా, రాజంపేట సబ్ కలెక్టర్ భావనతో కలిసి ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి డిప్యూటీ కలెక్టర్లు ఆయా ప్రాజెక్టుల పరిధిలో విస్తరణ, అభివృద్ధి పనులకు సంబంధించి భూసేకరణ, ఆర్ & ఆర్ అవసరాలపై ప్రణాళికలు సిద్ధం చేసి, బడ్జెట్ కేటాయింపుల వివరాలతో కూడిన నివేదికలు సమర్పించాలన్నారు. అలాగే భూసేకరణ ప్రక్రియలో భాగంగా అన్ని రకాల రెవెన్యూ, పర్యావరణ అనుమతులతో పాటు కోర్టు కేసు వ్యవహారాలను అధిగమించేందుకు సత్వర చర్యలు చేపట్టాలన్నారు.

## ఆరోగ్యంతోనే మంచి ఆనందం ఎద్దల మాట సద్ది మూట...

వలస సుభాష్ వ్యవస్థాపక అధ్యక్షులు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ



**హుస్నాబాద్ రన్ న్యూస్** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ప్రముఖ సంఘ సేవకులు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ విలేకరులకు ప్రకటన విడుదల చేసి ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ఆరోగ్యమే మహాభాగ్యము అనే సూక్తిని పెద్దలు అన్నారని పెద్దల మాట సద్ది మూట గుర్తు చేస్తూ ఆరోగ్యంగా లేకుంటే ఎన్ని డబ్బులు ఉన్నా సుఖం లేని లేనట్టే అని ఆయన అన్నారు ప్రస్తుత జీవనశైలితో ప్రపంచ ఆరోగ్యం తిరోగమనం బాటపడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు మారుతున్న కాలానికి అనుగుణంగా రోగాలు పెరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ విధిగా ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాలని ఆయన ప్రత్యేకంగా కోరారు ప్రపంచ ఆరోగ్య సంస్థ 1948లో గుర్తించిందని తొలిసారిగా వరల్డ్ హెల్త్ అసెంబ్లీ ఏర్పాటు చేసింది ప్రతి ఏటా ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నిర్వహించాలని ఈ అసెంబ్లీ 1950లో తీర్మానం చేసిందని ఆయన చెప్పారు ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఓసారి హెల్త్ చెకప్ చేసుకోవాలని ఆయన సూచించారు సిగిరెట్ మద్యపానం గుట్కా గంజాయి డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు ప్రతి ఒక్కరూ నిత్యం సంధ్య వేళలో నిత్యం నడకతో మెరుగైన ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చని ఆయన అన్నారు ఇంటిలో వేడివేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని అప్పుడే ఆరోగ్యం బాగుంటుందని ఆయన సూచించారు జింక్ ఫుడ్ మసాలాలు ఫ్రై ఆహారాలు తగ్గించాలని ఆయన కోరారు మీ చక్కటి ఆరోగ్యానికి మీ అలవాట్లే కారణం అవుతాయని ఆయన అన్నారు ప్రతిరోజు తీరికలేని పనులతో మనిషి తన ఆరోగ్యం గురించి పట్టించుకోవడం మానేశాడని నిద్రలేమి సమయం అనుకూలం లేని ఆహారం మనిషిని బాగా దెబ్బ తీస్తున్నాయని ఆ అలవాటు మని అందరం ఆరోగ్యంగా ఉండాలని నేటి ముఖ్య ఉద్దేశము ఏదైనా సాధించాలంటే ముందు ఆరోగ్యమే ముఖ్యమని ఆయన అన్నారు కాబట్టి మంచి ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యమైనవంతమైన జీవితాన్ని గడపాలని ఆయన పేర్కొన్నారు అందరం ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం కృషి చేద్దామని పేర్కొన్నారు

## (. ఐ జే యు ) శాఖ వారు రూపొందించిన ఉగాది డైరీని


తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీం
చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి
ఆవిష్కరించారు



**హైదరాబాద్ రన్ న్యూస్ ( టి యు డబ్ల్యు జె)** (. ఐ జే యు ) వరంగల్ జిల్లా శాఖ వారు ప్రప్రథమంగా రూపొందించిన 2026 ఉగాది డైరీని హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ రామచందర్, ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్, కోశాధికారి కోదాటి గోపాలకృష్ణ, జాతీయ కార్యవర్గ సభ్యులు మిద్దెల రంగనాథ్, ఎలక్ట్రానిక్ మీడియా వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందులశ్రీధర్, సీనియర్ జర్నలిస్ట్ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం లో 14వ డివిజన్ మధురానగర్ కాలనీ కి చెందిన చిలువేరి శ్రీనివాస్ పుట్టినరోజు వేడికలు





**మధురానగర్ కాలనీ రన్ న్యూస్** ఇలాంటి పుట్టినరోజులు ఎనో మరిఎనో జరుపుకోవాలని నిండు నూరేండ్లు జీవించాలి కోటి కాంతుల చిరునవ్వుతో మీరు ఎల్లప్పుడూ నవ్వుతూ హాయిగా సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో భోగభాగ్యాలు సిరులు సంపదలు ప్రతి పుట్టినరోజు మీకు రెట్టింపు ఆనందాన్ని ఇవ్వాలని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆ ముక్కోటి దేవతలను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ౯ా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలూ9